**013/DD/18**

Tc - 37

| Register Number | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|

## DEPARTMENTAL EXAMINATIONS

## TRANSLATION TEST — SECOND PAPER — TRANSLATION OF NEWS PAPER REPORT IN TELUGU TO ENGLISH

(Without Books)

Maximum Time : 2.30 hours                Maximum Marks : 100

**Answer ALL questions.**                **(4 × 25 = 100)**

**Translate into English.**

1. ఆనందం అనే ద్వారం ఒకటి మూసుకుంటే మరొకటి తెరచుకుంటుంది. కాని మనం మూసుకున్న ద్వారాన్నే చాలాకాలం చూస్తూ మనకోసం తెరుచుకున్న మరొక ద్వారాన్ని గమనించం. పాల నుండి పెరుగు వెంటనే ఒక్కసారిగా రానట్లే దుశ్చర్యలకు ఫలితం వెంటనే లభించదు. నివురు గప్పిన నిప్పువలె దుశ్చర్యలు దహించివేస్తాయి. ఉప్పు ఆహారానికి రుచి నిచ్చినట్లు, దీపం చీకటిలో వెలుగు నిచ్చినట్లు, పవిత్రత జీవితాన్ని అర్ధవంతం చేస్తుంది. అది భగవదంశను ప్రతిబింభిస్తుంది. శక్తివంతమైన మెదడును కూడా మద్యం మత్తెక్కించగలిగిట్లే అధికారం గొప్ప హృదయాన్ని కూడా మైమరిపించగలదు. అపరిమితమైన అధికారం గల మనిషి మంచిగా తెలివిగా ఉండలేడు.

2. హైదరాబాదు మైక్రోసాఫ్ట్ సి.ఇ.ఒ సత్య నాదెల్ల భారతదేశానికి తన హృదయంలో ఎల్లప్పుడు ఒక ప్రత్యేక స్థానమున్నదని చెప్పారు.

క్రికెట్ ఆటలోని స్ఫూర్తి, దేశంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేయడం వల్ల కలిగిన అనుభవాలే శ్రీ నాదెల్ల మైక్రోసాఫ్ట్ చరిత్రలో తనకు స్థానం కలిగిందని తనకు భారతదేశం అభ్యాసానికి ఆకరంగా ఇప్పటికి కూడా కొనసాగుతుందని తెలిపారు బిజినెస్ లైన్ జరిపిన ఒక భేటిలో.

తన అభివృద్ధిని ఎంచి చూస్తే భారతదేశం అభ్యాసానికి ముఖ్యమైన ఆకరంగా ఉండడమే. చిన్న వ్యాపారాన్ని నేర్పుతో అధిక ఉత్పత్తితో పబ్లిక్ సెక్టార్‌గా రూపొంది సఫలీకృతులయ్యాం. జయప్రదంగా అభివృద్ధిని సాధించడం చాలా అద్భుతమైన విషయం. భారతదేశం అతి ముఖ్యమైన ఆకారం అభ్యాసానికి .

[Turn over

3. మనము మన దేశమున గొప్ప అటవీ సంపదను కలిగియున్నాము. ఈ అడవులు మనకు మిక్కిలి ఉపయోగకరములయిన వస్తువులనిచ్చును. ఇళ్ళు కట్టుకొనుటకు, ఓడలు, నౌకలు నిర్మించుకొనుటకు కావలసిన కలపను అవి మనకు ఇచ్చును. అడవుల వలన మనము పండ్లను, తేనెను కూడా పొందగలము. మన అడవులు మనకు ఇంకను అనేక విధములుగా ఉపయోగపడును. అడవులు సింహములు, పులులు, ఏనుగులు మొదలైన క్రూర జంతువులకు ఆశ్రయమిచ్చును. ఈ అడవులలోని చెట్లపై సుందరమైన పక్షులు అనేకము నివసించును. ఇవి అన్నియు మన జాతీయ సంపద. మన అడవులలోని జంతువులను, పక్షులను చూచుటకై ఎంతో మంది ప్రజలు అనేక దేశముల నుండి వచ్చుచుందురు. ఈ ప్రజలు మన నగరములను దర్శించి యీ దేశమునందలి మన జీవన విధానమును గూర్చి తెలిసికొందురు. ఆ విధముగా వారు మనకు స్నేహితులగుదురు.

4. మనము ఆందోళనల యుగములో నివసించుచున్నాము. దేశములో ఏదో ఒక ప్రాంతమున జరిగిన ఏదో ఒక ఆందోళనను గూర్చి వార్తాపత్రికలలో మనము చదువని రోజు లేదు. ఆందోళనలు లేకుండా ఒక దినము కూడా గడచుట లేదు. ఆందోళన అనునది మన అవసరములకు గుర్తు. మన సమస్యలను పరిష్కరించుటకు చేసెడి ప్రయత్నము అనుటలో సందేహము లేదు. అయినను మనము ప్రజాస్వామ్యములో జీవించుచున్నామని గుర్తించుకొనవలెను. శాంతియుత విధానములను విడిచి మనకు కావలసిన దానిని సాధించుకొనలేము. సంస్థలు, సమిష్టి సంపద అనునవి మొత్తము జాతికంతటికిని చెందిన నష్టమగును. అది చివరకు మనందరకు వ్యక్తిగత నష్టముగా పరిణమించును. అందువలన మన జాతి బలహీనమగును. ఎన్నో శ్రమలుపడి త్యాగములు చేసి సంపాధించుకొన్న మన స్వాతంత్ర్యమునకే ప్రమాదము వాటిల్లును. కావున హింసకు, ప్రజాస్వామ్యమునకు పొత్తు కుదరదని మనమందరము గుర్తుంచుకొనవలెను.

---